తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం

8 జూన్ 2026

పేజీలు : 08






# ఉప్పల్ అభివృద్ధికి స్వర్ణయుగం

## రూ.1,511 కోట్ల భారీ ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

- మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవనం, ప్రత్యామ్నాయ రహదారులు,
- 6 వరుసల వంతెన, జిల్లా ఆసుపత్రికి శ్రీకారం
- దివంగత మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి విగ్రహం ఏర్పాటు
- ఉప్పల్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతాం - సీఎం

ఉప్పల్, జూన్ 7 (జనంసాక్షి):
ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో రూ.1,511 కోట్ల విలువైన పలు ప్రతిష్ఠాత్మక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఒకే వేదికపై వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఉప్పల్ రాజకీయ, పరిపాలనా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది.ప్రజల అవసరాలు, భవిష్యత్ నగర విస్తరణ, పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ సమస్యలు, మెరుగైన వైద్య సదుపాయాలు, సమర్థవంతమైన పరిపాలన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టులను రూపొందించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే దశాబ్దాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉప్పల్‌ను అత్యాధునిక సౌకర్యాలతో కూడిన అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**ప్రధాన ప్రాజెక్టులు:**

- మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనం: 10 ఎకరాల్లో రూ.98 కోట్లతో నిర్మాణం. ప్రజలకు అన్ని మున్సిపల్ సేవలు ఒకే చోట అందుబాటులోకి రానున్నాయి.
- ప్రత్యామ్నాయ రహదారులు: రూ.960 కోట్లతో నిర్మాణం. ఉప్పల్, మల్కాజిగిరి, కాప్రా, సికింద్రాబాద్ ప్రాంతాల ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం.

**ఆరు వరుసల వంతెన:**
టీకేఆర్ కళాశాల కూడలి వద్ద రూ.416 కోట్లతో నిర్మాణం. ట్రాఫిక్ రద్దీ తగ్గించి ప్రయాణ సమయం ఆదా చేస్తుంది.

**జిల్లా ఆసుపత్రి:** రూ.37.50 కోట్లతో 100





## రూ.99 కోట్లతో ఎంఎంసీ నూతన కార్యాలయ భవనానికి ఘన శంకుస్థాపన

**బోడుప్పల్ (జనంసాక్షి) :**
ఉప్పల్ బగాయత్‌లో రూ.99 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) నూతన కార్యాలయ భవనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు. ఎంఎంసీ నూతన కార్యాలయ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు నిర్వహించగా, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## విజయ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల విజయోత్సవ సంబరాలు

**ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే**



## ఉప్పల్ భగాయత్‌లో ఘనంగా కుల సంఘాల భవనాల ప్రారంభోత్సవాలు

- వంజరి కుల ఆత్మగౌరవ భవనం, సోమవంశ సహస్రార్జున క్షత్రియ పట్కర్ (ఖత్రి) సమాజ్ భవనాలు లోకార్పణ
- సమాజ ఐక్యత, విద్యా అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణకు కీలకం

*ఉప్పల్ భగాయత్ ప్రాంతం శనివారం వివిధ సామాజిక వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచే రెండు ముఖ్యమైన భవనాల ప్రారంభోత్సవాలకు వేదికగా నిలిచింది.*

## ఆడాల నిఖిల్ కుమార్ మరింత ఎదగాలి

- ఉద్యమకారుల కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి
- హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ నిఖిల్‌కు ఘన సన్మానం



## ఘనంగా ముగిసిన బూర్గుల ప్రీమియర్ లీగ్ సీజన్ 9

- విన్నర్‌గా పంజాబ్ జట్టు రన్నర్ ఆఫ్‌గా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, చింతగూడెం సర్పంచ్ నరేష్



# వంటగ్యాస్ ధరల పెంపుకు నిరసనగా బిజెపి

## ప్రభుత్వం పై మండిపడ్డ బి ఆర్ ఎస్ మహిళలు



**హయత్ నగర్, జూన్ 7 (జనం సాక్షి)** దేశవ్యాప్తంగా సామాన్య, మధ్యతరగతి ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆర్థిక భారం మోపిందని భారస పార్టీ మహిళలు ఆరోపించారు. ఎల్బీనగర్ చౌరస్తాలో గ్యాస్ ధరలకు పెంపునకు నిరసనగా టిఆర్ఎస్ మహిళా నాయకురాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ వినియోగ 14.2 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరను మళ్ళీ రూ.29 పెంచడం తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే గత మూడు, నాలుగు నెలలలో 89 రూపాయలు పెంచడం జరిగింది అని మోడీ ప్రభుత్వం మీద మహిళలు మండిపడ్డారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, విద్యా, వైద్య ఖర్చులు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో వంటగ్యాస్ ధరలను మళ్లీ పెంచడం కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారాన్ని మోపుతున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి, పేద కుటుంబాలు ఈ నిర్ణయంతో మరింత ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది నెలలుగా వరుసగా గ్యాస్ ధరలు పెరుగుతుండటంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. మహిళలు, గృహిణులు వంటగ్యాస్ ఖర్చులను భరించలేని పరిస్థితికి చేరుకుంటున్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ ధరల పెంపును ఉపసంహరించుకోవాలని, గ్యాస్ సబ్సిడీని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలపై భారం మోపే నిర్ణయాలను పునఃపరిశీలించి, ధరలను నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. దానిలో భాగంగా ఎల్.బి.నగర్ చౌరస్తా వద్ద కట్టెలపొయ్యి మీద వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బారాస పార్టీ సీనియర్ మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం, ఆహార భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## ఆర్‌బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు జూన్ 7(జనంసాక్షి)** ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా ఆర్‌బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సందేశం ఇచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా పదికాలాలు ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆహార భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం ఆరోగ్యకర ఆహారమే మహాభాగ్యం' అన్న ఆర్‌బీఓఎల్ సీఈఓ ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం. ఈ సందర్భంగా ఆర్‌బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు కీలక సందేశం అందించారు. ఆరోగ్యమే మహాభాగ్యం. మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. కల్తీ లేని, పోషకాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా పదికాలాలు ఆరోగ్యంగా జీవించవచ్చు" అని ఆయన తెలిపారు. ఆహార భద్రత కేవలం ప్రభుత్వాలు లేదా సంస్థల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత వహించాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. పరిశుభ్రమైన ఆహారపు అలవాట్లు, నాణ్యమైన ఆహార పదార్థాల ఎంపిక ద్వారా అనారోగ్యాలను నివారించవచ్చని వివరించారు. ఆహార భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని ఆయన గుర్తుచేశారు.

# న్యూమెస్ కాలనీలో 'శాంతి' పాదయాత్ర

## త్వరలో మంచినీటి పైప్‌లైన్ పనులు, రహదారులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హామీ



**అల్వాల్, జూన్ 7(జనంసాక్షి):** స్థానిక కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజాసమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆమె న్యూమెస్ కాలనీలో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గల్లీలో పర్యటిస్తూ కాలనీవాసులతో ముఖాముఖి మాట్లాడారు. కాలనీలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఆమె నివాసితులకు తెలియజేశారు. పాదయాత్రలో భాగంగా కాలనీవాసులు తమ గోడును శాంతి శ్రీనివాస్‌రెడ్డి వద్ద వెళ్లబోసుకున్నారు. కాలనీలో మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిందని, గ్రీన్‌ఫీల్డ్ కాలనీకి అనుసంధానంగా కొత్త సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు ఆమెకు వినతిపత్రం అందజేశారు. ప్రజా సమస్యలపై మాజీ కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ... ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్యత క్రమంలో వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అరుణ్, లింగారెడ్డి, జార్జ్, కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా పైలట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తాండూరు జూన్ 7 (జనంసాక్షి)** తాండూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ యువ నేత పైలట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు తాండూరు పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఆధ్వర్యంలో ఉదయం శ్రీ శ్రీ శ్రీ భావిగిరి భద్రేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ కాళికా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రోహిత్ రెడ్డి పేరిట అర్చన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రియతమ నాయకుడు రోహిత్ రెడ్డిపై ఆ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోహిత్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ప్రాంగణం అభిమానుల నినాదాలతో మార్మోగింది. పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



# తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- నవాబ్ పేట్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య సలహాదారులు,మాదిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- ముందుగా బీఆర్ఎస్ శ్రేణులు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపరు..!!



నవాబుపేట జూన్ 7.(జనం సాక్షి ) నవాబు పేట మండల కేంద్రంలోని బిఆర్స్ పార్టీ కార్యలయం వద్ద ఆదివారం మండల ముఖ్య సలహాదారులు మాదిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కోట్లధిరూపాయల నిధులు తీసుకొచ్చి ఎంతో అభివృద్ధి చేసిన వ్యక్తి అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకను నవాబ్ పేట్ మండల కేంద్రంలో నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పైలెట్ రోహిత్ రెడ్డి అంటే యువతకు స్ఫూర్తి ఆయన గత 15 సంవత్సరాల నుండి తాండూరు తో పాటు జిల్లా ప్రజల సేవలో ఉన్నాడని అన్నారు. జిల్లాలో బి ఆర్ స్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి అంటేనే రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనం అని అన్నారు. ఈ కార్యక్రమంమండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్,పురుషోత్తం, నరేందర్ రెడ్డి,మహేష్ రెడ్డి,కడిచర్ల సుధాకర్,శ్రీకాంత్ గౌడ్,శేఖర్,బద్రి,మల్లేష్,వినోద్ ,మాణిక్ రెడ్డి, తలరీ శేఖర్, అనంతయ్య,అనిల్,నవీన్, బక్కని శేఖర్, కిషోర్,రాజు, బక్కని కుమార్, తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి )** చౌదరిగూడా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2010-11 సం:లో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. చాలా ఏళ్ల తర్వాత ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకున్నారు. చిన్ననాటి ఆటలు తరగతి గది అల్లరి, పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్య క్రమశిక్షణ నేర్పిన పాత ఉపాధ్యాయులను ఈవేదికపై ఘనంగా సల్మానించారు. ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మహమ్మద్ అలీ. నర్సింలు శకుంతల, శాంతా, విజయలక్ష్మి విద్యార్థు లు మల్లేష్, పవన్, శివశంకర్, మహేష్, తాహెర్, అశ్రప్, సంధ్య, ప్రత్యూష, మంగమ్మ. విజయలక్ష్మి పాల్గొనడం జరిగింది.

# ఆత్మరక్షణకు తైక్వాండో దోహదం

## శ్రీనివాస్‌కి మెడల్, బెల్ట్, సర్టిఫికెట్స్ అందజేత



**తాండూరు జూన్ 7(జనంసాక్షి)** బాలబాలికల స్వీయ ఆత్మరక్షణకు తైక్వాండో ఎంత గానో దోహదపడుతుందని మాస్టర్ మనోహర్ పేర్కొన్నారు. తాండూర్ పట్టణం శివమ్ హై స్కూల్ లో ఆదివారం అంతారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ కుమారుడు శ్రీనివాస్ కి మెడల్, బెల్ట్, సర్టిఫికెట్లను మాస్టర్ మనోహర్ చేతుల మీదుగా అందుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా నుంచి గ్రాండ్ మాస్టర్ మనోహర్ వద్ద తైక్వాండోలో శిక్షణ పొందుతున్నారు. శ్రీనివాస్. ఈ శిక్షణ విభాగంలో నాన్ చాక్, స్టిక్, స్పీడ్ ఫైటింగ్, కిక్స్, త్రోస్, లాక్స్, జూడో, ఫ్లైయింగ్ కిక్స్ శిక్షణ తీసుకుంటూ శ్రీనివాస్ గ్రీన్ బెల్ట్ సాధించాడు. ఈ సందర్భంగా మాస్టర్ మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు విద్యతోపాటు ఆత్మరక్షణ విద్య అత్యంత ప్రధానమన్నారు. ఈ తైక్వాండో ద్వారా స్వీయరక్షణతో పాటు మానసిక ధృఢత్వం, శారీరక వికాసం, క్రమశిక్షణ, ఆత్మ స్థైర్యం పెంపొందు తాయన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ కుశాల్, తైక్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ కర్నాటి శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి ప్రమీలకు ఘన నివాళి



**ఇబ్రహీంపట్నం ,జూన్ 7(జనం సాక్షి )** మంచాల మండల మాజీ జడ్పీటీసీ, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు కర్నాటి ప్రమీల దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం మంచాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్, ముదిరెడ్డి కోదండ రెడ్డి టిపిసిసి సభ్యులు, మర్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కర్నాటి ప్రమీల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శోకతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, సర్పంచ్ దేంది రామ్ రెడ్డి , నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్, ఇటికాల గోవర్ధన్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమీల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఆధ్యాత్మిక చింతనలోనే అసలైన ప్రశాంతత ఉంది



**అంబర్పేట్ జూన్ 7 (జనం సాక్షి)** ఈ ఆధునిక ప్రపంచంలో మానవుడు తీరిక లేక జీవితం గడుపుతూ శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురై సరైన జీవనశైలిని అలవర్చుకోలేకపోతున్నాడని, తద్వారా రుగ్మతులకు గురి అవుతున్నాడని కేంద్ర మంత్రి సికింద్రాబాద్ ఎం పి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహాభియాన్ 2026 హైదరాబాద్ సెంట్రల్ జిల్లా సౌభాగ్య రిసార్ట్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఉదయం ఐదు గంటలకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అభిషేకం పూజ నిర్వహించి, స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖులు మరియు యశ్వంత్ పాల్గొన్నారు.

## ఘనంగా పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.
- పైలెట్ మణికొండ నివాసం వద్ద అభిమానుల కోలాహలం.
- తాండూరులో జిల్లా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ, పైలెట్ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న నాయకులు.



**తాండూరు జూన్ 7(జనంసాక్షి)** తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని మణికొండ నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రోహిత్ రెడ్డి అభిమానులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి, తాండూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పంజుగుల శ్రీశైల్ రెడ్డి, వికారాబాద్ మాజీ జడ్పీటీసీ ప్రమోదిని, సతీమణి ఆర్తి రెడ్డి, రితేష్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొనగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన పైలెట్ రోహిత్ రెడ్డి మరింత ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయం

### రాష్ట్ర మహిళ శక్తి మై వాయిస్ సంఘం అధ్యక్షులు హైమారెడ్డి



**శామీర్ పేట్, జూన్ 7(జనం సాక్షి )** మీ సమస్య మా పరిష్కారం కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకమునకు సంబంధించిన ఇన్సూరెన్స్ బాండ్లను షామీర్ పేట డివిజన్ బాబాగూడా పరిధిలోని గ్రామస్తులకు ఉచితంగా మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.హైమారెడ్డి వ్యవస్థాపక అధ్యక్షురాలు మహిళా శక్తి మహిళా సంఘం మరియు బిజెపి రాష్ట్ర నాయకురాలు, రమేష్ అంబటి మహిళా శక్తి ట్రెజరర్, ఆంజనేయులు ముదిరాజ్ మహిళా శక్తి కార్యవర్గ సభ్యులు, సురేందర్ రెడ్డి, ఇంద్ర శేఖర్ రెడ్డి,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ ప్రైడ్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా ఎం శ్రవణ్ కుమార్ రెడ్డి, కె గోవర్ధన్ రెడ్డి



**కాప్రా, జూన్ 7 (జనం సాక్షి) :** కాప్రా సర్కిల్ చక్రిపురం శ్రీలక్ష్మి ప్రైడ్ కాలనీ నూతన నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జి లక్ష్మారెడ్డి రామకృష్ణారెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షునిగా ఎం శ్రవణ్ కుమార్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా కే గోవర్ధన్ రెడ్డి కోశాధికారిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పి మహేందర్ రెడ్డి జాయింట్ సెక్రటరీగా సంతోష్ గుప్తాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనను కాలనీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి కాలనీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి వెంకట్ రెడ్డి కే మల్లారెడ్డి డి మల్లారెడ్డి కే రామ్మోహన్ పి భరత్ రెడ్డి, అడ్వైజర్ గా రామచంద్ర గుప్తా లక్ష్మారెడ్డి రామకృష్ణారెడ్డి ఎన్నుకున్నారు.

## ఫీజులు పెంచారు.... నిర్వహణ మరిచారు

- షటిల్ కోర్టు నిర్వహణపై ఎంఎంసి క్రీడా విభాగం తీవ్ర నిర్లక్ష్యం...
- మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**హయత్ నగర్, జూన్ 7 (జనం సాక్షి)** ఎం ఎం సి క్రీడా విభాగం బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ లో తీవ్ర నిర్లక్ష్యంగా పనిచేస్తుందని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధి లోని సచివాలయ నగర్ షటిల్ కోర్టు క్రీడాకారులు, షటిల్ కోర్టు లోని సమస్యలు పరిష్కరించాలని లచ్చిరెడ్డి ని కోరడంతో క్రీడా సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ గత కొంత కాలంగా ఇండోర్ స్టేడియం పైకప్పు కురుస్తుందని అధికారులకు తెలిపిన కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయి కనీస నిర్వహణ లోపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. షటిల్ ఆడే వారి దగ్గర నుంచి ఒక్కొక్కరికి 500 రూపాయలు ఫీజు వసూలు చేస్తున్నారు, కానీ ప్రస్తుతం 1500 రూపాయలు పెంచడం సరికాదని, వెంటనే పెంచిన రుసుమును తగ్గించాలని అన్నారు. నిర్వహణ మాత్రం గాలికి వదిలేసి ఇలా నెల రుసుమును పెంచడం సరికాదన్నారు. ఎం ఎం సి కి ఫీజు కడుతున్న క్రీడాకారులు నిర్వహణ ను వారే సొంతంగా చూసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మరమ్మతుల కోసం 25 లక్షల రూపాయలను ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని, వెంటనే నిధులు మంజూరు చేసి, మరమ్మతులు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తలకొండపల్లి జూన్07(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 బ్యాచ్ 10,వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఓ ఫంక్షన్ హాల్ లో 18సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. అదేవిధంగా తనతో కలిసి చదువుకున్న ముగ్గురు మిత్రులు మరణించడంతో వారికి ఘన నివాళులర్పించారు. మిత్రుల కష్టసుఖాలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో పాఠశాలకు, స్నేహితులకు ఎలాంటి అవసరం వచ్చిన అందరం కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాంపూర్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసినా కాశన్న, ఉపాధ్యాయులువెంకటస్వామి, ప్రమోద్, బద్రినాయక్, అశోక్, మైపాల్ రెడ్డి, మరియు పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వాలు మారిన...పేదోడి బతుకులు మారలే!

## బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్




**హయత్ నగర్, జూన్ 7 (జనం సాక్షి)** రాష్ట్రం సిద్ధించి 12 ఏళ్లు దాటిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అట్టడుగు వర్గాల ప్రజల బతుకులు, జీవనోపాధి తెలంగాణ ఆకాంక్షలు నెరవేరలేదని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగే కొద్దీ తిరుగుబాటు అనివార్యం అవుతుందని, తెలంగాణలో అభివృద్ధి పేరిట జరిగే నిర్మాణము పాలకులకు ఏటీఎంల మారిందని ఆరోపించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వము రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, మాట మార్చిందని మండిపడ్డారు. డిగ్రీలు, పీజీలు, పి హెచ్ డి లు చదువుకున్న యువకులు ఉద్యోగాలు రాక అడ్డా కూలీలుగా, సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేక విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల వైపు చూస్తున్నారని, ప్రవేటు స్కూల్లో ఫీజుల దోపిడీ అరికట్టడంలో ప్రభుత్వ పెద్దలు విఫలమయ్యారని ఎద్దేవ చేశారు. పేదోడు ప్రవేట్ హాస్పిటలలో బిల్లులు చెల్లించలేక ఆస్తులు అమ్ముకుని ప్రాణాలను కాపాడుకుంటున్నారు. ప్రభుత్వ హాస్పటల్ లలో మౌలిక వసతులు కల్పించక, ప్రవేట్ హాస్పటల్ మీద ఆధారపడి ఎంతోమంది ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల మధ్య మత విద్వేషాలతో రెచ్చగొట్టి ప్రాంతీయ వాదాన్ని దెబ్బతీసే విధంగా కుట్ర చేస్తున్నారు. అదేవిదంగా నియోజవర్గాల పునర్విభజనలో భాగంగా ఉత్తరాది నాయకులు దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే బీసీ సమాజం చూస్తూ ఊరుకోదని, పునర్విభజనలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించిన తరువాత నే నియోజకవర్గాల పునర్విభజన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.

# ఉప్పల్‌లో బీఆర్ఎస్‌ను బలహీనపరుస్తున్నది ఎవరు..?

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీరుపై అరటికాయల భాస్కర్ తీవ్ర విమర్శలు
- పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్న ఆవేదన
- కాంగ్రెస్ అనుకూల వర్గాలకు ప్రాధాన్యం కల్పించడం వల్ల కేడర్‌లో అసంతృప్తి
- వెంటనే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ అధిష్టానానికి విజ్ఞప్తి



ఉప్పల్, జూన్ 7 (జనం సాక్షి): ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకపోవడం, వారిని పక్కనబెట్టి ఇతర వర్గాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారనే ఆరోపణలతో పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి పెరుగుతోందని ఉప్పల్ 10వ డివిజన్‌కు చెందిన కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్‌లో టీఆర్ఎస్ హయాం నుంచే పార్టీని బలోపేతం చేయడానికి అనేక మంది కార్యకర్తలు తమ సమయాన్ని, శ్రమను వెచ్చించారని, క్లిష్ట పరిస్థితుల్లో కూడా పార్టీ జెండాను భుజాన మోసి ప్రజల్లోకి తీసుకెళ్లారని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అలాంటి కార్యకర్తలను పూర్తిగా విస్మరిస్తూ, పార్టీ సిద్ధాంతాలతో సంబంధం లేని వ్యక్తులకు ప్రాధాన్యం కల్పించడం వల్ల కేడర్‌లో తీవ్ర నిరుత్సాహం నెలకొందని అన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేసిన వారికి గౌరవం, గుర్తింపు దక్కాల్సిన సమయంలో వారినే పక్కనబెట్టడం బాధాకరమని భాస్కర్ పేర్కొన్నారు. పార్టీ కోసం రాత్రింబవళ్లు శ్రమించిన కార్యకర్తల కంటే ఇటీవల రాజకీయంగా చేరిన వర్గాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే భావన కేడర్‌లో బలంగా ఉందని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే పార్టీకి అంకితభావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తల మనోధైర్యం దెబ్బతింటుందని హెచ్చరించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి దోహదం చేసే విధంగా కాకుండా, ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా లాభం చేకూర్చే విధంగా ఉన్నాయని భాస్కర్ ఆరోపించారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో అంతర్గత విభేదాలకు అవకాశం కల్పించే నిర్ణయాలు తీసుకోవడం వల్ల కార్యకర్తల్లో అయోమయం నెలకొందని అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ నియోజకవర్గ ప్రజలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు కనిపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, కాలనీల అభివృద్ధి వంటి అంశాల్లో ఆశించిన పురోగతి లేదని పేర్కొన్నారు. మరోవైపు పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాల్సిన సమయంలో అంతర్గతంగా విభజనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రత్యేకంగా డివిజన్ ఇన్‌చార్జ్ వ్యవస్థపై భాస్కర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఈ విధానాన్ని అమలు చేయడం వల్ల కార్యకర్తల మధ్య వర్గపోరు పెరిగే అవకాశం ఉందని, ఇది పార్టీ ఐక్యతకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. ఒకే పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలను వేర్వేరు వర్గాలుగా విభజించడం వల్ల కేడర్‌లో సమన్వయం దెబ్బతింటోందని తెలిపారు. ఉప్పల్ 10వ డివిజన్‌ను బీఆర్ఎస్‌కు బలమైన కోటగా తీర్చిదిద్దడంలో స్థానిక కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని భాస్కర్ గుర్తు చేశారు. అలాంటి కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోమని స్పష్టం చేశారు. పార్టీని నమ్ముకుని కష్టపడిన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం వెంటనే దృష్టి సారించాలని, స్థానిక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకుని సమగ్ర సమీక్ష నిర్వహించాలని ఆయన కోరారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సరైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కేడర్‌లో నెలకొన్న అసంతృప్తిని నివారించాలని సూచించారు. పార్టీని బలోపేతం చేసిన కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అని, వారి భావోద్వేగాలు, అభిప్రాయాలను గౌరవించినప్పుడే బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అరటికాయల భాస్కర్ పేర్కొన్నారు. ఉప్పల్‌లో పార్టీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ చెరువువెంటి ఈశ్వర దేవాలయంలో వైభవంగా శివ సహస్రనామ సమితి 16వ వార్షికోత్సవం



**తాండూరు జూన్ 7(జనంసాక్షి)** పట్టణ సమీపంలో ని శ్రీచెరువువెంటి ఈశ్వర దేవాలయంలో శ్రీ శివ సహస్రనామ స్తోత్ర పారాయణ సమితి 16వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావీరశైవ సమాజ అధ్యక్షులు తంబాకు చంద్రశేఖర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశివ సహస్రనామ స్తోత్ర సమితి అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. 16 ఏళ్లుగా నిర్విరామంగా సాగుతున్న సహస్రనామ పారాయణ సేవలను భక్తులు కొనియాడారు. సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు ,ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వర్షాలకే..... చెరువులను తలపిస్తున్న రహదారులు!



**హయత్ నగర్, జూన్ 7 (జనం సాక్షి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు పూర్తిగా గాలికొదిలేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎక్కడ చూసినా గుంతలమయమే" అన్న చందంగా రోడ్ల దుస్థితి తయారైందని. ఉమ్మడి హయత్ నగర్ డివిజన్ పరిధిలో నేతాజీ కాలనీ మెయిన్ రోడ్ నుండి విలేజ్ రోడ్ లింక్ రోడ్ దుస్థితి, ప్రధాన కూడళ్లు, కాలనీల రోడ్లు కనీసం నడవడానికి కూడా వీల్లేని విధంగా మారాయి. వర్షం పడితే గుంతలు ఎక్కడున్నాయో? తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానిక కాలనీ అసోసియేషన్లు, ప్రజలు మొరపెట్టుకుంటున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, యుద్ధప్రాతిపదికన ఈ గుంతలను పూడ్చి, కొత్త రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం ఆపాలి!సామ తిరుమల రెడ్డి మాజీ కార్పొరేటర్ హయత్ నగర్ .

## సురేందర్ రెడ్డిని పరామర్శించిన

# చీఫ్ విప్ మహేందర్ రెడ్డి



**తాండూరు జూన్ 7(జనంసాక్షి)** యాలాల మండలం పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్‌లో కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. చికిత్స అనంతరం ఆయన ఇంటికి చేరుకోగా, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి సురేందర్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మహేందర్ రెడ్డి సురేందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార కోఆర్డినేటర్ కరణం పురుషోత్తం రావు, సుధాకర్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్ చారీ, అబ్దుల్ ఖవి, బిర్కెట్ రఘు, భగవాన్, సిద్ధా అయ్యా, రవి కుమార్, కాంతు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మహిళ, రెండు ఎద్దులు మృతి





**చేవెళ్ల, జూన్ 07 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలో ఆదివారం కురిసిన భారీ వర్షం విషాదాన్ని మిగిల్చింది. మండలంలోని గుండాల గ్రామానికి చెందిన యాలాల మల్లారెడ్డికి చెందిన రెండు ఎద్దులు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. మృతి చెందిన ఎద్దుల విలువ సుమారు రూ. 1.50 లక్షలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. తనకు ఆర్థిక నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా కేసారం వార్డులో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. పిడుగుపాటుకు ఓ మహిళ మృతి చెందింది. మృతి చెందిన మహిళ కర్ణాటక రాష్ట్రానికి చెందినవారని, ఉపాధి కోసం కేసారం వార్డులో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. భారీ వర్షాలు, పిడుగుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఘనంగా ముగిసిన బూర్గుల ప్రీమియర్ లీగ్ సీజన్ 9

- విన్నర్‌గా పంజాబ్ జట్టు రన్నర్ అఫ్‌గా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మరియు చింతగూడెం సర్పంచ్ నరేష్



(ఫరూఖ్ నగర్) జనంసాక్షి : రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో గత 15 రోజులుగా జరుగుతున్న బూర్గుల ప్రీమియర్ లీగ్ సీజన్ 9 ఈరోజుతో ఘనంగా ముగిసింది. ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ మరియు సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు హోరాహోరీగా తలబడ్డాయి. అయితే ఫైనల్ మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. అనంతరం పంజాబ్ కింగ్స్ జట్టుకు బూర్గుల గ్రామ సర్పంచ్ చిలుకమర్రి రాజగోపాల్ రెడ్డి మరియు చింతగూడెం సర్పంచ్ నరేష్ చేతుల మీదుగా మొదటి బహుమతిని బూర్గుల గ్రామానికి చెందిన చిన్నయ్యగారి ఎల్లయ్య పంజాబ్ జట్టుకు ట్రోఫీతో పాటు నగదు బహుమతిని అందజేయడం జరిగింది. అదేవిధంగా రెండో బహుమతిని గెలుపొందిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు గ్రామ పెద్దలు సర్పంచ్లు కలిసి బూర్గుల గ్రామానికి చెందిన ఎండి సాబేర్ సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ట్రోపీ మరియు నగదు బహుమతిని అందజేయడం జరిగింది. అదేవిధంగా సీజన్లో అత్యుత్తమగా రాణించిన క్రీడాకారులను ప్రత్యేక బహుమతులతో అభినందించారు. బెస్ట్ బ్యాట్ మాన్ గా రాజు గౌడ్, బెస్ట్ బౌలర్ గా ప్రవీణ్, బెస్ట్ వికెట్ కీపర్ గా శ్రీను, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ గా శివ, ఫైనల్ మ్యాచ్ మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గా శ్రీ చరణ్ గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని అదే విధంగా తమకు నచ్చిన క్రీడా రంగాల్లో కూడా రాణించాలని అన్నారు. ఉమ్మడి బూర్గుల స్థాయి క్రికెట్ పోటీలో సత్తా చాటిన క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసాని ఇచ్చారు. చింతగూడెం సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువకులు మొబైల్ ఫోన్ల కి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని అలాంటిది మన దగ్గర ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో దాదాపు 15 రోజులుగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం గర్వకారణమని అన్నారు. యువకులు మొబైల్ల కంటే క్రీడల వైపు ముగ్గు చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బూర్గుల ఉప సర్పంచ్ శివలీల రాజేందర్, నేరెళ్ల చెరువు ఉప సర్పంచ్ జావిద్, బూర్గుల వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ అరుణ శివకుమార్ మరియు ఆర్గనైజర్ మల్లేష్ అలీమ్ రమేష్ మల్లేష్, లు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కు సహకారం అందించిన స్పాన్సర్స్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ టోర్నమెంట్ ను వీక్షించిన గ్రామ పెద్దలకు యువకులు క్రీడాకారులు తదితరులు ధన్యవాదములు తెలియజేసారు.

# విజయ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల విజయోత్సవ సంబరాలు

- ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



కాప్రా, జూన్ 7 (జనం సాక్షి ) : విద్యార్థులు ఉన్నంత లక్ష్యాన్ని సాధించి దేశానికి సేవలు అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా ఆదిత్య నగర్ లోని విజయ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు ఫలితాల ప్రభంజనం సృష్టించిన తరుణంలో విజయోత్సవ సభను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విజయ హై స్కూల్లో అభ్యసించిన విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. విద్యలో ఉత్తమప్రతిభను కనబరచిన ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకుతన వంతు అన్ని రకాలుగా సహాయసహకారాలను అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు పాఠశాల టాపర్ గా నిలిచిన సాహితీ - 584 మార్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా 10,000 రూపాయలను, రెండవ ర్యాంకు సాధించిన మేఘనాలహరి - 582 మార్కులు 7500రూపాయలు, మూడవ ర్యాంకు సాధించిన వరునిక - 579 మార్కులు 5000 రూపాయలతో పాటు శాలువ, మెమంటోలతో సత్కరించారు. 500మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 92 మందికి జ్ఞాపికలు, శాలువాలతో యాజమాన్యం ఘనంగా సన్మానించారు. పాఠశాల చైర్మన్ కొప్పునూరి బసప్ప మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో దేశౌన్నత్యాన్ని చాటుతూ దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఇంతటి ఫలితాలు సాధించడానికి కారకులైన ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, సీనియర్ మైనారిటీ కాప్రా ప్రెసిడెంట్ బద్రుద్దీన్, కాప్రా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, పాఠశాల చైర్మన్ కొప్పునూరి బసప్ప, వ్యవస్థాపకురాలు శ్రీమతి విజయలక్ష్మి, విజయ ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ శెట్టి చంద్రశేఖర్, పాఠశాల సభ్యులు రాజశేఖర్ ప్రభు, కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్, డైరెక్టర్ కొప్పునూరి వీణ, ప్రిన్సిపాల్ డి.వి.బాబు, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయోత్సవ సభను విజయప్రదం చేశారు

# ఉప్పల్ భగాయత్‌లో ఘనంగా కుల సంఘాల భవనాల ప్రారంభోత్సవాలు

**ఉప్పల్, జూన్ 7 (జనంసాక్షి):** ఉప్పల్ భగాయత్ ప్రాంతం శనివారం వివిధ సామాజిక వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచే రెండు ముఖ్యమైన భవనాల ప్రారంభోత్సవాలకు వేదికగా నిలిచింది. తెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన వంజరి కుల ఆత్మగౌరవ భవనంతో పాటు సోమవంశ సహస్రార్జున క్షత్రియ పట్కర్ (ఖత్రి) ప్రాంతీయ సమాజ్ నూతన భవనంలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర రవాణా ఒ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజాల అభ్యున్నతి, విద్యా ప్రగతి, సామాజిక ఐక్యత కోసం కుల సంఘాల భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కేవలం సమావేశాలకు మాత్రమే కాకుండా యువతకు మార్గనిర్దేశం చేసే కేంద్రాలుగా, సామాజిక సేవా కార్యక్రమాలకు వేదికలుగా, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే సంస్థలుగా ఇవి నిలవాలని ఆకాంక్షించారు. వంజరి కుల ఆత్మగౌరవ భవనం ప్రారంభోత్సవంలో మాట్లాడిన నాయకులు వంజరి సమాజం విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సోమవంశ సహస్రార్జున క్షత్రియ పట్కర్ (ఖత్రి) సమాజ్ భవన ప్రారంభోత్సవంలో కూడా సమాజ ఐక్యత, విద్యా అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణకు ఈ భవనాలు కేంద్ర బిందువులుగా నిలవాలని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల సత్కారంఈ సందర్భంగా 2026 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సోమవంశ సహస్రార్జున క్షత్రియ పట్కర్ (ఖత్రి) సమాజానికి చెందిన విద్యార్థులను ఘనంగా సత్కరించా రు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కుల సంఘాల భవనాలు సామాజిక చైతన్యానికి, సాంస్కృతిక పరిరక్షణకు, విద్యా ప్రోత్సాహానికి కేంద్రాలుగా మారాలని ఆకాంక్షించారు. తెలంగాణ వంజరి సంఘం అధ్యక్షుడు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కే. వెంకటేశం, కార్యనిర్వహణ కార్యదర్శి వంజరి ప్రవీణ్ తో పాటు వంజరి సంఘం నాయకులు, క్షత్రియ పట్కర్ సమాజ్ ప్రతినిధులు, పెద్దలు, యువత, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో సమాజ సభ్యులు పాల్గొన్నారు. ఒకే రోజు రెండు సామాజిక వర్గాల భవనాల ప్రారంభోత్సవాలు జరగడం పట్ల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సమాజ ఐక్యత, విద్యా అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణకు ఈ భవనాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.




# ఉప్పల్ అభివృద్ధికి స్వర్ణయుగం

పడకల ఆసుపత్రి నిర్మాణం. మల్కాజిగిరి, ఉప్పల్, హబ్సిగూడ, నాచారం తదితర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

**రాజిరెడ్డి విగ్రహం ఏర్పాటు**

దివంగత మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ ప్రకటనతో కార్యక్రమ ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఒకే రోజు రూ. 1,511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆడాల నిఖిల్ కుమార్ మరింత ఎదగాలి

- ఉద్యమకారుల కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి
- హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ నిఖిల్‌కు ఘన సన్మానం



సికింద్రాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్‌గా ఆడాల నిఖిల్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తార్నాకలోని ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యమకారుల కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆడాల నిఖిల్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. దళితరత్న అవార్డు గ్రహీత ఆడాల శివకుమార్, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి, దళితరత్న అవార్డు గ్రహీత అడ్వకేట్ సీ. సత్యనారాయణ, దళితరత్న అవార్డు గ్రహీత అనిల్ కుమార్, అలాగే దళితరత్న అవార్డు గ్రహీత దార్ల యాద య్య పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం సాధన, యువత రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆడాల నిఖిల్ కుమార్ నాయకత్వంలో ఎస్సీ విభాగం మరింత బలోపేతమై ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తరించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ కి రాజీనామాకు సిద్ధమైన మాజీ ప్రజా ప్రతినిధి

- తన అనుచరులతో కలసి ముక్కుమ్మడి రాజీనామాలు.
- కాంగ్రెస్ లో కష్టపడి పని చేసిన గుర్తింపు లభించకపోవడమే కారణం

**ధారూర్ జూన్ 07 (జనంసాక్షి) :** ధారూర్, జూన్ 07 (జనంసాక్షి): నవాబుపేట్ మండలంలో ఒక గ్రామంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు తన అనుచరులు 200 మందితో కలసి కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పడానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు దక్కకపోవడం, స్థానిక స్థాయిలో తగిన ప్రాధాన్యత లభించకపోవడం, పార్టీ నాయకుల విధానాలపై అసంతృప్తి వంటి కారణాలతో ముక్కుమ్మడి రాజీనామాలు చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం.

ఇప్పటికే యువ నాయకుడు తన అనుచరులతో సమావేశం నిర్వహించి రాజీనామా నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో 15 సంవత్సరాలుగా కష్టపడి పని చేసినా, సొంత డబ్బులు ఖర్చు చేసినా, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సరైన గుర్తింపు లభించకపోవడం, స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నుంచి సరైన ప్రోత్సాహం లభించకపోవడం, పార్టీలో వర్గపోరు, పైకి వచ్చిన ప్యారచూట్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి కారణాలు రాజీనామా నిర్ణయానికి దారి తీసినట్లు అనుచరులు తెలిపారు.

**ఆవేదన వ్యక్తం చేసిన యువ నాయకుడు**

గతంలో పార్టీ అధికారంలో లేనప్పుడు కష్టనష్టాలు భరిస్తూ, సొంత డబ్బులు ఖర్చు చేసి పార్టీని బలోపేతం చేసినా, ప్రస్తుతం గుర్తింపు లేకపోవడం, పేద ప్రజలకు సరైన న్యాయం చేయలేకపోవడం, తన బలమైన బీసీ సామాజిక వర్గానికి కూడా సరైన ప్రాధాన్యత లభించకపోవడం వంటి కారణాలతో ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా గుర్తింపు లభించకపోవచ్చనే ఆందోళనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒకవేళ రాజీనామా చేస్తే భవిష్యత్ రాజకీయ ప్రయాణం ఏ పార్టీతో కొనసాగించాలనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో కీలక రాజకీయ పరిణామంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.